క్లుప్తంగా

వైకుంఠరావుకు ఏఎస్సైగా పదోన్నతి



రావులపాలెం: స్థానిక పోలీస్‌స్టేషన్ రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ పి.వైకుంఠరావుకు ఏఎస్సైగా పదోన్నతి లభించింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ నుంచి ఉత్తర్వులు అందినట్టు వైకుంఠరావు బుధవారం తెలిపారు. దీంతో సీఐ జేమ్స్ రత్నప్రసాద్, ఇతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

అన్నదాన పథకానికి విరాళం



దాతకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఈఓ

ఆత్రేయపురం: పురాణ ప్రసిద్ధి చెందిన ర్యాలి జగన్మోహినీ కేశవ స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించే అన్నదాన పథకానికి రూ.10,116 విరాళం అందినట్టు ఆలయ ఈఓ బి.కృష్ణ చైతన్య తెలిపారు. పెనుగొండకు చెందిన నిట్టల శరత్ సంజయ్, ఇంద్రాణి దంపతులు విరాళం అందించినట్టు తెలిపారు. దాతలకు ఆయన చేతుల మీదుగా స్వామివారి చిత్రపటం అందజేశారు.

మాతా,శిశు మరణాలను నివారించాలి

అంబాజీపేట: మాతా,శిశు మరణాలు నివారించేందుకు ప్రతీ గ్రామంలోను అవగాహన కల్పించి చైతన్య పరచాలని జిల్లా స్టాటిస్టికల్ అధికారి ఎస్.వీరబాబు, డీపీవో రవిలు అన్నారు. గంగలకుర్రు అగ్రహారం హెల్త్ సబ్ సెంటర్‌ను జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ స్త్రీలు, కౌమర దశలో ఉన్న బాలికలు రక్తహీనతకు గురికాకుండా వైద్య సలహాలు పాటించాలన్నారు. అనంతరం రక్తహీనతతో ఉన్న గర్భిణులు, బాలికలు తీసుకోవల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కలిపంచారు. అంతకుముందు ఎఎన్ఎం, ఆశా, ఎంఎల్‌హెచ్‌పీ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డేటా మేనేజర్ కృష్ణ మోహన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించండి



చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే చేస్తున్న సిబ్బంది

సఖినేటిపల్లి: మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీ ప్రీ స్కూల్స్‌కు పంపాలని రాజోలు ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి కోరారు. బుధవారం అప్పనరామునిలంకలో అంగన్‌వాడీ సెంటర్‌లో అంగన్‌వాడీ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. సీడీపీవో మాట్లాడుతూ ప్రీ స్కూల్స్‌లో మంచి వాతావరణంలో పిల్లలకు సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, సర్పంచ్ ఇందుకూరి సుబ్బరాజు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.


ఉత్తమ సేవలతోనే గుర్తింపు



నరసింహాన్ని సత్కరిస్తున్న సిబ్బంది

పి.గన్నవరం: ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను సమాజం ఎన్నటికీ మరువదని, వారికి మంచి గుర్తింపు ఉంటుందని యూనియన్ బ్యాంక్ ఊడిమూడి, ముంగండ బ్రాంచి మేనేజర్లు అల్లు త్రినాథ్, కోట అశోక్ అన్నారు. పి.గన్నవరం బ్రాంచి మేనేజర్‌గా పనిచేస్తున్న కేటీ వెంకట నరసింహం ర్యాలి బ్రాంచికి సీనియర్ మేనేజర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నరసింహంను స్థానిక బ్రాంచి కార్యాలయంలో బుధవారం సిబ్బంది దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. తనకు సహకరించిన బ్రాంచి సిబ్బందికి, ఖాతాదారులకు నరసింహం కృతజ్ఞతలు తెలిపారు. పి.గన్నవరం బ్రాంచి సబ్ మేనేజర్ సుమలత, ఆర్‌డీఓ సుభాష్, సాయిదీప్ శరత్, బొరుసు చంద్రశేఖర్, సుంకర శ్రీను, సూదా వీరభద్ర రావు, మామిళ్లపల్లి శ్రీనివాస్, అడ్డగళ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం ఏర్పాటు



నూతన విద్యుత్ స్తంభం

అంబాజీపేట: తొండవరం జెడ్పీ హైస్కూల్ కాలనీలో ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేశారు. ఈ నెల 24వ తేదీన 'ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం' అనే శీర్షికన సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి విద్యుత్ శాఖ సబ్ ఇంజినీర్ కె.మోహన్ స్పందించి తన సిబ్బందితో నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

- డీఎం అండ్ హెచ్ఓ దుర్గారావుదొర
- గ్రామాల్లో ప్రబలుతున్న సీజనల్ జ్వరాలు
- వైద్యారోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీలు



వీరవల్లిపాలెంలో ఇంటింటా సర్వే చేస్తున్న డీఎం అండ్ హెచ్ఓ ఓ దుర్గారావు దొర



అంబాజీపేటలో డయేరియాపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ సరోవర్



పెదపట్నంలంకలో నీటిని పరీక్షిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు

అయినవిల్లి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరమవుతాయని వీరవల్లిపాలెం గ్రామస్తులకు డీఎంఅండ్‌హెచ్ఓ ఒ.దుర్గారావుదొర సూచించారు. బుధవారం ఆయన గ్రామంలో పర్యటించారు. కలెక్టర్ హిమాన్సు శుక్లా ఆదేశాల మేరకు గ్రామాన్ని సందర్శించారు. ఆయనతోపాటు అధికారులు రెండు బృందాలుగా విడిపోయి గ్రామంలో ప్రతి ఇంటినీ సర్వే చేశారు. పక్షవాతం, గుండె సంబంధ వ్యాధులతో బాధపడుతున్న వారినికి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో సర్పంచ్ సలాది బుచ్చిరాజు ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి దుర్గారావు దొర గ్రామస్తులతో అవగాహన కల్పించారు. ఆరోగ్య సూత్రాలను ప్రజలకు వివరించారు. వెద్యాధికారి పి.విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి

అంబాజీపేట: డయేరియాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ జి.సరోవర్, పీహెచ్‌సీ వైద్యాధికారి కె.వి.శ్రీనివాస్ అన్నారు. స్థానిక కొర్లపాటివారిపాలెంలో డయేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ డయేరియా కలుషితమైన ఆహారం, నీళ్లు తీసుకోవడం వల్ల వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా పాటించాలని కోరారు. వేసవి ముగిసి వర్షాకాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లో రక్షిత మంచినీటి చెరువులకు కొత్త నీరు పెడతారని వైరల జ్వరాలు వస్తాయని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతేకాకుండా ఇంటింటికీ తిరిగి 5 ఏళ్లు లోపు పిల్లలను గుర్తించి ఓఆర్ఎస్, జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. పంచాయతీ సిబ్బందితో కలిసి తాగునీటి సరఫరాలో క్లోరినేషన్, శానిటేషన్ వంటి పనుల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

అంటువ్యాధులపై..

మామిడికుదురు: అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంఈఓ మోకా వెంకన్నబాబు సూచించారు. పెదపట్నంలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు తాగునీటి పరీక్షలు చేశారు. వర్షాకాలంలో డయోరియా వంటి అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ముందుగా ఏఎన్ఎం పి.నాగమణి, ఎం.తల్లీ నాగమణి, ఎంఎల్‌హెచ్‌పీ నాగదుర్గ తాగునీటి పరీక్షలు చేశారు. అందరూ స్వచ్ఛమైన తాగునీటిని వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సుందరనీడి రాజేష్‌కుమార్, కార్యదర్శి డి.సురేష్, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ఆత్రేయపురం: గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ ఎస్.వెంకటేశ్వరరావు, ఈఓపీఆర్‌డీ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ , ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారధ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వై. శ్రీదర్, అంగన్‌వాడీ సిబ్బంది, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలమూరు మండలంలో..

ఆలమూరు: పెదపళ్ల పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్న వైద్యారోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యాధికారులు పి.భవానీశంకర్, డి.సాయికిషోర్ అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో గురువారం వైద్యారోగ్య సిబ్బందికి సెక్టార్ సమావేశం జరిగింది. జూన్ నెలలో సాధించిన ప్రగతిని అధికారులకు ఆరోగ్య సిబ్బంది వివరించారు. అనంతరం సబ్‌సెంటర్ల వారీగా వైద్యాధికారులు రికార్డులను తనిఖీ చేసి, పలు సూచనలు ఇచ్చారు. సీహెచ్ఓ పి.రాధాకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్, ఏపీపీ రాజా సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.ఉమ పాల్గొన్నారు.

రెండు కుటుంబాలకు రూ.50 వేల సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న డాక్టర్ సంజీవ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య

మామిడికుదురు: ఈదరాడ గ్రామానికి చెందిన ప్రముఖ హోమియో వైద్యులు చిక్కం సత్యసంజీవ్, అతని స్నేహితులు, బంధువులు బుధవారం రెండు కుటుంబాలకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించారు. దొడ్డవరపు వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. అతని ఇద్దరు కుమార్తెలకు ఒక్కొక్కరికి రూ.20 వేలు వంతున రూ.40 వేలు సహాయం అందించారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న అదే గ్రామానికి చెందిన కొర్లపాటి శ్రీరామమూర్తి డయాలసిస్‌కు రూ.10 వేలు సహాయం అందించారు. ఈ సహాయాన్ని మాజీ ఎంపీటీసీ యెరుబండి లక్ష్మయ్య చేతుల మీదుగా అందించారు. మాజీ సర్పంచ్ చిక్కం రాంబాబు, స్థానికులు సాధనాల సుబ్బారావు, యెరుబండి కాంతారావు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయండి

మామిడికుదురు: వరంగల్‌లో జూలై 7వ తేదీన జరిగే మాదిగల ఆత్మ గౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నూటికుర్తి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మామిడికుదురు అంబేడ్కర్ సామాజిక భవనంలో బుధవారం ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు సిర్రా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడారు. మంద కృష్ణమాదిగ ఎమ్మార్పీఎస్‌ను ఏర్పాటు చేసి 30 ఏళ్లు గడుస్తుందన్నారు. ఈ ఉద్యమం ద్వారా కృష్ణమాదిగ సమాజానికి ఎంతో మేలు చేశారన్నారు. పేదలకు, దివ్యాంగులకు ఉపయోగపడే ఎన్నో పథకాలు సాధించారని చెప్పారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుమర్తి భాస్కరరావు, ఎంఎస్‌పీ అధ్యక్షులు తొత్తరమూడి శ్రీను, మంద గాంధీ, బొంతు సుధాకర్, ముసూడి ప్రభాకర్, బాబూరావు పాల్గొన్నారు.

దాతల సహకారం.. సామాజిక హితం



చిరతపూడిలో ఫ్రీజర్‌ను ఆవిష్కరిస్తున్న వడయార్, సర్పంచ్ బేబి రాణి

అంబాజీపేట: తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సామాజిక హితానికి పాటుపడిన దాతలైన కుమారులకు అభినందనీయులని రాష్ట్ర ప్రభుత్వ ఆస్థాన శిల్పి రాజకుమార్ వడయార్ పేర్కొన్నారు. అమలాపురం చెందిన దివంగత డాక్టర్ పచ్చిగోళ్ల సత్యనారాయణ మూర్తి, రోహిణి దంపతుల జ్ఞాపకార్థం కుమారులైన పచ్చిగోళ్ల సత్యనారాయణరావు(సతీష్), పచ్చిగోళ్ల రాధాకృష్ణ (కృష్ణ)ల సహకారంతో లక్ష రూపాయలతో సమకూర్చిన బాడీ ఫ్రీజర్ బాక్స్, రూ.1.30 లక్షలతో సమకూర్చిన 30 సిమెంట్ బెంచీలు, వెరసి రూ.2.30 లక్షలను సామాజిక హితానికి వితరణ చేశారు. వీటిని బుధవారం వడయార్ ప్రారంభించారు. అనంతరం వడయార్ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలోనూ ఆఖరి నిద్ర సహజమని, మరణించిన వ్యక్తి బంధువులు అంతిమ యాత్రలో పాల్గొనడానికి ఆలస్యమయ్యే పరిస్థితులో బాడీ ఫ్రీజర్ బాక్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆ పరిస్థితిని గమనించి గత 10 ఏళ్ల నుంచి ఇళ్ల ఏడుకొండలు, ఎల్.ఆర్.కె.మూర్తిల నిర్వాహణలో మూడు బాడీ ఫ్రీజర్ బాక్సులను ఉచితంగా ఇస్తూ సామజిక హితానికి పాటు పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట బేబిరాణి, ఉప సర్పంచ్ చింతపల్లి షణ్ముఖ వెంకటలక్ష్మి, నాయకులు రెడ్డి రామకృష్ణ, నేదునూరి వీర్రాజు, పిల్లా ఏసుబాబు, రంపం వీరబద్రరావు, కోరుకొండ జాన్, అధ్యక్షులు దాసరి వీరబాబు, సూరిశెట్టి నాగరాజు, డాక్టర్ రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘాల సేవలు ఆదర్శనీయం

మండల ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం



కొత్తపేటలో ఎమ్మెల్యే బండారును సత్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘాల నాయకులు

కొత్తపేట: అనాదిగా కొత్తపేట మండలంలో ఆర్యవైశ్య సంఘాలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా జిల్లాలో ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండల ఆర్యవైశ్య సంఘానికి ఇటీవల ఎన్నిక నిర్వహించగా ఎన్నికైన యెండూరి పవన్‌కుమార్, నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం, అభినందన కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో జరిగిన సభకు ప్రస్తుత మండల సంఘం అధ్యక్షుడు శ్రీఘాకోళ్లపు లక్ష్మీనారాయణ (బాబి) అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కంచర్ల వెంకట్రావు (బాబి) ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు వివిధ రూపాల్లో సేవా కార్యక్రమాలతో పాటు నియోజకవర్గంలో ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం ద్వారా ఆదర్శంగా నిలిచారన్నారు. నూతన కార్యవర్గం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షుడు యెండూరి పవన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీఘాకోళ్లపు చినసుబ్బారాయుడు (చిన్ని), కోశాధికారి కంచర్ల సాంబమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీఘాకోళ్లపు బంగారం, సత్యవరపు నాగరాంబాబు, కార్యదర్శులు చొప్పెర్ల సాయి, శ్రీఘాకోళ్లపు సత్తిబాబుతో పాటు 21 మంది డైరెక్టర్లచే జిల్లా అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జిల్లా నాయకులు అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేగా ఎన్నికైన సత్యానందరావును స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా తస్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కంచర్ల చినవీరభద్రరావు, కోశాధికారి కంచర్ల కృష్ణమోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యవరపు జమీందార్, వివిధ విభాగాల జిల్లా, మండల అధ్యక్షులు, ప్రతినిధులు యెండూరి సీతామహాలక్ష్మి, డాక్టర్ పీ కృష్ణారావు, తమ్మ సాయిప్రసాద్, కొత్త బంగారం, గమిడి ఆనంద్ తదతరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గంగయ్య సేవలు మరువలేనివి

రాజోలు: మాజీ ఎమ్మెల్యే మంగెన గంగయ్య సేవలు మరువలేనివని పలువురు నాయకులు అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే గంగయ్య 21వ వర్థంతి పురస్కరించుకుని తాటిపాక సెంటరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజోలు నియోజకవర్గ అభివృద్ధికి గంగయ్య ఎనలేని కృషి చేశారన్నారు. నాయకులు పోతు కాశీ, కటికిరెడ్డి బుజ్జి, జక్కంపూడి వాసు, తాటికాయల బాబులు, లంకలపల్లి సుబ్బారావు, యెరుబండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు గంగయ్య

మలికిపురం: రాజోలు మాజీ ఎమ్మెల్యే మంగెన గంగయ్య చిరస్మరణీయుడని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ కొనియాడారు. బుధవారం మలికిపురంలో సెంటర్లో గంగయ్య 21వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద ఎమ్మెల్యే వరప్రసాద్ నివాళులర్పించారు. గంగయ్య విగ్రహ దాత, జనసేన సమన్వయ కర్త గుండుబోగుల పెదకాపు ఆధ్వర్యంలో జరిగిన పై కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , నాయకులు పాల్గొన్నారు.

ఏడుగురిపై కేసు

అయినవిల్లి: మాగం గ్రామంలో అమ్మవారి తీర్థంలో అనుమతులు ల్లేకుండా రికార్డు డ్యాన్స్ నిర్వహిస్తున్న ఏడుగురిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.రాజేష్‌కుమార్ తెలిపారు. దీనికి సంబంధించి ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం మాగం గ్రామంలోని మహాలక్ష్మమ్మ, మరిడమ్మ అమ్మవార్లకు తీర్థమహోత్సవాలు నిర్వహించగా, ప్రభుత్వ అనుమతుల్లేకుండా ఓ యువతితో రికార్డింగ్ డ్యాన్స్ ఏర్పాటు చేశారు. ఇది తెలుసుకున్న ఎస్సై ఘటన స్థలానికి చేరుకుని సరికి రికార్డింగ్ డ్యాన్స్ చేస్తున్న యువతి, మరో ఆరుగురు నిర్వాహకులు అక్కడి నుంచి పరారైయ్యారు. రికార్డింగ్ డ్యాన్స్‌కు ఉపయోగించి టాటా ఏసీ వ్యాన్, సౌండ్ సిస్టమ్‌ను ఎస్సై స్వాధీనం చేసుకుని ఆ ఏడుగురిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

డీఈఓ కమల కుమారి



ఆర్.ఏనుగుపల్లిలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న డీఈఓ కమలకుమారి

పి.గన్నవరం: బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి వి.కమల కుమారి పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. మండలంలోని ఆర్.ఏనుగుపల్లి గ్రామంలో బుధవారం జరిగిన «నేను బడికి పోతా» కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఆవాసంలో బడి ఈడు పిల్లల్ని గుర్తించి, పాఠశాలల్లో చేర్పించాలని సీఆర్పీలు, పార్ట్ టైం టీచర్లకు సూచించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమాల్లో సమగ్ర శిక్ష జిల్లా ప్రాజక్టు కోఆర్డినేటర్ బి.మధుసూదనరావు, సీఎంఒ సుబ్రహ్మణ్యం, మండల విద్యాశాఖ అధికారులు కోన హెలీనా, సీహెచ్.వీరభద్రం, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి



అంబాజీపేటలో రైతులకు అవగాహన కల్పిస్తున్న మేనేజర్లు కిరణ్, వీరభద్రం

అంబాజీపేట: వరినారు వేసే సమయంలోనే నాణ్యమైన విత్తనాలు ఎంపిక వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని నూజివీడు సీడ్స్ కంపెనీ రీజనల్ మేనేజర్, టెర్‌టోరియల్ మేనేజర్ కిరణ్, వీరభద్రం అన్నారు. అంబాజీపేట ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో వరి సాగు చేపట్టే రైతులకు స్వర్ణ రకం విత్తనాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపద 9558, కస్ట్ ప్లస్ (సంపద గోల్డ్) 9381, పూర్ణిమ 210 రకాలతో వరి సాగు చేపట్టడం వల్ల వాతావరణానికి అనుగుణంగా పంట దిగుబడి వస్తుందన్నారు. పురుగులు, తెగుళ్ల బెడద నుండి ఈ మూడు రకాలు తట్టుకుంటాయన్నారు. గత ఏడాది ఈ మూడు పంటలు వేయడం వల్ల తక్కువ ఖర్చుతో, అధిక దిగుబడులు సాధించిన రైతులు ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల డవలప్‌మెంట్ ఆఫీసర్ మట్టపర్తి వరుణ్‌కుమార్, దంగేటి వినయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

మత్తుకు బానిసైతే జీవితం చీకటి



రాజోలు కళాశాలలో ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

రాజోలు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మత్తు పదార్థాల నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ జె.శాంతకుమారి ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శాంతకుమారి మాట్లాడుతూ మత్తుపదార్థాలు సేవించడం ద్వారా జీవితాలు చీకటిమయమవుతాయన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాల నిషేధంపై గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. గ్రామాల్లో గంజాయి వాడకం పెరిగిపోయిందని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై పృధ్వీ వివరించారు. అధ్యాపకులు శ్రీరాములు, అంబేద్కర్, కుమారరాజు, బి.నరసింహరావు, గణేశ్వరరావు, శాంతిశ్రీ, అరుంధతి, పి.శ్రీనివాసు, డి.నాగమణి, రాజు, హరివెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: మత్తు పదార్థాల వినియోగంతో నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడి అనారోగ్యం బారిన పడతారని, భవిష్యత్ అంధాకారమవుతుందని పి.గన్నవరం సీఐ డి.ప్రశాంత్‌కుమార్, ఎంపీడీఓ జి.వి.సరోవర్, తహసీల్దార్ జె.విమలకుమారి అన్నారు. అంబాజపేటలో ఎస్సై కె.చిరంజీవి ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్ఎం విద్యార్థులచే అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. ర్యాలీలో పీహెచ్‌సీ కె.ఎన్.శ్రీనివాస్, సీహెచ్‌వో బి.అప్పారావు, ఎస్ఎస్ఎం కళాశాల కరస్పాండెంట్ సాయిప్రసాద్, ప్రిన్సిపాల్ రాధామణి పాల్గొన్నారు.

రావులపాలెం: మాదకద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రావులపాలెం టౌన్ సీఐ జేమ్స్ రత్న ప్రసాద్ సూచించారు. బుధవారం స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు డ్రగ్స్ రహిత సమాజం కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం కాలేజీ విద్యార్థులతో ర్యాలీ , మానవహారం నిర్వహించారు. ఎస్సై రాజేష్ ప్రిన్సిపాల్ పి.గోపాలకృష్ణ, లైబ్రేరియన్ ఎన్.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు: స్థానిక ఎస్ఈబీ పోలీసులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై డి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సేవించడం, విక్రయించడం నేరమన్నారు. అనంతరం కొత్తూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం బి.అప్పాజీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాడపల్లి వెంకన్న ఆలయ అభివృద్ధికి కృషి

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే బండారు సత్యనందరావు అన్నారు. బుధవారం ఆయన స్వామి వారిని దర్శించుకుని ఆలయ ఆవరణలో రూ 8.50 లక్షలతో నిర్మించిన వసంత మండపాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ భూపతిరాజు వెంకట సత్యనాగకిషోర్‌కుమార్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో బోల్తా : ఇద్దరికి గాయాలు

అంబాజీపేట: కముజువారిలంక పంచాయతీ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తా పడగా ఇరువురికి గాయలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపేట నుంచి ముక్కామల వైపు పుస్తకాల లోడుతో ఉన్న ఆటోను, ప్యాసింజర్ ఆటో వెనుక నుంచి ఢీ కొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో పుస్తకాల లోడు ఆటో బోల్తా పడింది. ప్యాసింజర్ ఆటోలో ఉన్న ప్రయాణికులు నేలపూడి నిర్మలకు, ఆటో డ్రైవర్‌కు గాయాలు కావడంతో 108లో కొత్తపేట ఆస్పత్రికి తరలిచారని స్థానికులు తెలిపారు.

జ్వర పీడితులకు పరామర్శ

పి.గన్నవరం: బెల్లంపూడి అంబేడ్కర్ కాలనీలో ఇటీవల విష జ్వరాలకు గురై కోలుకుంటున్న బాధితులను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, డీఎంఅండ్‌హెచ్ఓ సీహెచ్‌వీ భరతలక్ష్మి బుధవారం పరామర్శించారు. జ్వరపీడితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును, పారిశుధ్య పనులను వారు పరిశీలించారు. ఇటీవల కామెర్ల వ్యాధికి గురై మాతా చిన్న (55) మృతి చెందగా, అతడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. అంతకు మందు గ్రామ సర్పంచ్ బండి మహాలక్ష్మి ఆధ్వర్యంలో కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టారు. ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎంపీడీఓ సీహెచ్.త్రిశూలపాణి, వైద్యాధికారిణి రియాజ్‌తున్నీషా బేగం, ఎంపీహెచ్ఓ శ్రీనివాసరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శామ్యూల్‌రాజు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.